# Communist Party of India (Marxist)

## Greater Hyderabad Central City Committee

1-7-144, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, Ph.27609083
E.mail:cpmhydcommittee@gmail.com

Secretary : **M.Srinivas** 9490098661


**ప్రచురణార్థం :** **తేది : 07-08-2022**

## స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టుల వీరోచితపాత్ర
## - ఆర్.సుధాభాస్కర్

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా సిపిఎం నగర కమిటీ నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొన్న నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకుల నుండి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాలను కమ్యూనిస్టులు ఉత్తేజ పరిచారని, కార్మిక, రైతు, విద్యార్థి తదితర సంఘాలను ఏర్పాటు చేసి అన్ని తరగతులను స్వాతంత్ర ఉద్యమంలో భాగం చేశారని, కమ్యూనిస్టులను అణిచి వేయడానికి అనేక కుట్రకేసులు బనాయించినప్పటికీ కమ్యూనిస్టులు తమ పోరాటాలను సాగించారని తెలియజేశారు. బ్రిటిష్‌వాళ్ళను దేశం నుండి తరిమి వేయడమే లక్ష్యంగా స్వాతంత్ర్య ఉద్యమం జరిగిందని, ఈ మహెూద్యమంలో లక్షలాదిమంది ప్రజలు త్యాగాలు, కమ్యూనిస్టుల వీరోచిత పాత్రను మరువలేమని ఉద్ఘోదించారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగానే వివిధ రాష్ట్రాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఎత్తున జరిగాయని వారు గుర్తు చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక సమస్యలపై కమ్యూనిస్టులు విశేష కృషి చేశారని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ వ్యతిరేక పోరాటాల్లో కమ్యూనిస్టులు ముందు భాగంలో ఉండగా, ఆర్.ఎస్.ఎస్. దాని అనుబంధ సంస్థలు బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో లేకపోగా బ్రిటిష్‌కు లొంగిపోయి స్వాతంత్ర్య ఉద్యమానికి ద్రోహం చేశారని చెప్పారు. ఆర్.ఎస్.ఎస్. ముస్లిం లీగ్ సంస్థలు రెచ్చగొట్టడం కారణంగానే దేశ విభజన సమయంలో మత ఘర్షణల్లో లక్షలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత బిజెపి పాలన తిరిగి దేశ విభజన నాటి పరిస్థితులను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నదని, దేశ వనరులను చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య, లౌకిక భావాలను కాపాడుకోవాలని, నగరంలో ఆగస్టు 15 వరకు స్వాతంత్ర్య పోరాట వజ్రోత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు సిపిఎం తరపున జరుపుతున్నామని తెలిపారు. సభలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, కె.నాగలక్ష్మి, ఎం.మహేందర్‌లు పాల్గొన్నారు.

**(ఎం.శ్రీనివాస్)**
కార్యదర్శి